నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**హెపటైటిస్‌లో భారత్@2**

హెపటైటిస్ బి, సి కేసులకు సంబంధించిన రిపోర్టును ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ఏప్రిల్ 10న విడుదల చేసింది. 2022లో అత్యధిక హెపటైటిస్ (కాలేయ వాపు) కేసులు నమోదైన దేశాల జాబితాలో చైనా మొదటి స్థానంలో ఉండగా, భారత్ రెండో స్థానంలో ఉంది. చైనాలో 8.3 కోట్లు, భారత్‌లో 3.5 కోట్ల హెపటైటిస్ కేసులు నమోదయ్యాయి. వైరల్ హెపటైటిస్ వల్ల ప్రపంచ వ్యాప్తంగా రోజూ 3,500 మంది మరణిస్తున్నారని డబ్ల్యూహెచ్‌వో పేర్కొన్నది.

nipuna
Every Wednesday Free Supplement
07.
5 జూన్ 2024
పేజీలు 8

# ముల్కీ నియమాలు కేటీపీఎస్‌కు వర్తించవని తీర్పునిచ్చిన హైకోర్టు జడ్జి?

## తెలంగాణ ఉద్యమం - రాష్ట్ర ఆవిర్భావం

1. రాష్ట్రాల పునర్విభజన కమిషన్ నివేదిక ఆధారంగా 1956లో ఏర్పాటైన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సంఖ్య వరుసగా..
 1) 14, 4 2) 14, 6
 3) 12, 6 4) 15, 7

2. స్వతంత్ర భారతదేశంలో హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీలో ఉన్న మొత్తం 175 శాసన సభ్యుల్లో తెలంగాణ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించిన శాసన సభ్యుల సంఖ్య?
 1) 90 2) 93 3) 95 4) 197

3. స్టేట్‌మెంట్స్
 ఎ. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ సిఫారసుల పట్ల డా. బీఆర్ అంబేద్కర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్రాల్లో జనాభా సంఖ్య పరంగా ఉండే వ్యత్యాసాలు భవిష్యత్తులో దేశం రాజకీయ పరంగా ప్రభావితం అయ్యే అవకాశముందని పేర్కొన్నాడు
 బి. ఉత్తర భారతదేశంలో అతిపెద్ద రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్ వంటివి అలాగే కొనసాగితే మైనారిటీ వర్గాలకు ప్రయోజనం కలుగుతుందని అంబేద్కర్ అభిప్రాయపడ్డాడు
 సరైన సమాధానాన్ని గుర్తించండి?
 1) ఎ సరైనది, బి తప్పు
 2) ఎ తప్పు, బి సరైనవి
 3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనవి

4. మహారాష్ట్రలో సామాజిక, ఆర్థిక, విద్య, పారిశ్రామిక రంగాల్లో నెలకొన్న అసమానతలను నిర్మూలించి అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలంటే మహారాష్ట్రను ఏ విధంగా విభజించాలని అంబేద్కర్ కోరుకున్నాడు?
 1) పశ్చిమ బొంబాయి, ఉత్తర బొంబాయి, కొంకణ్, విదర్భ
 2) బొంబాయి, కొంకణ్, మరాఠ్వాడా, విదర్భ
 3) బొంబాయి, నాగపూర్, విదర్భ, బల్లార్షా
 4) బొంబాయి నార్త్, బొంబాయి సౌత్, విదర్భ, నాగపూర్

5. మద్రాస్ రాష్ట్రంలో భాగంగా ఉన్న రాయలసీమ ప్రాంత అభివృద్ధి కోసం 1949లో ఏర్పాటు చేసిన బోర్డు?
 1) సీడెడ్ డిస్ట్రిక్ట్ సోషియో ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు
 2) సీడెడ్ డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ బోర్డు
 3) సీడెడ్ డిస్ట్రిక్ట్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు
 4) సీడెడ్ డిస్ట్రిక్ట్ వల్నరబుల్ ఏరియా డెవలప్‌మెంట్ బోర్డు

6. 1956, ఫిబ్రవరి 20న జరిగిన పెద్దమనుషుల ఒప్పందంపై రెండు రాష్ట్రాలకు చెందిన 8 మంది ప్రముఖులు ఎప్పుడు సంతకం చేశారు?
 1) 1956, మార్చి 19
 2) 1956, మే 20
 3) 1956, జూన్ 19
 4) 1956, జూలై 19

7. స్టేట్‌మెంట్స్
 ఎ. పెద్దమనుషుల ఒప్పందంలో (1956) 9వ అంశంగా ఉన్న తెలంగాణ ప్రాంతీయ మండలి ఏర్పాటును పేర్కొన్నప్పటికీ, ఈ మండలికి 1958లో చట్టబద్ధత లభించినప్పటికీ, ఈ మండలి 1960లో వెలుగులోకి వచ్చింది
 బి. తెలంగాణ ప్రాంత హక్కుల రక్షణ కవచంగా ఉండాల్సిన తెలంగాణ ప్రాంతీయ మండలిని ఆరుసూత్రాల పథకం అమల్లో భాగంగా 1973లో రద్దు చేయడం విషాదకరం
 సరైన సమాధానాన్ని గుర్తించండి?
 1) ఎ సరైనది, బి తప్పు
 2) ఎ తప్పు, బి సరైనవి
 3) ఎ, బి సరైనవి
 4) ఎ, బి తప్పు

8. జతపర్చండి.

| తెలంగాణ ప్రాంతీయ కమిటీ కాలం | చైర్మన్ |
|---|---|
| ఎ. 1960-64 | 1. చొక్కారావు |
| బి. 1964-67 | 2. హయగ్రీవాచారి |
| సి. 1967-72 | 3. అచ్యుతరెడ్డి |
| డి. 1972-73 | 4. రాజమల్లు |

 1) ఎ-1, బి-2, సి-3, డి-4
 2) ఎ-4, బి-3, సి-1, డి-2
 3) ఎ-3, బి-2, సి-1, డి-4
 4) ఎ-3, బి-4, సి-2, డి-1



9. తెలంగాణ ప్రాంతీయ కమిటీలో ఒక చైర్మన్, డిప్యూటీ చైర్మన్‌తో పాటు ఎంతమంది సభ్యులు ఉంటారు?
 1) 20 2) 25 3) 30 4) 35

10. తెలంగాణకు రక్షణలు కల్పించిన నోట్ ఆన్ సేఫ్‌గార్డ్స్‌లో తెలంగాణ ప్రాంతీయ కమిటీని ఎన్ని సంవత్సరాల తరువాత సమీక్షించాలని పేర్కొన్నారు?
 1) 5 2) 7
 3) 9 4) 10

11. స్టేట్‌మెంట్స్
 ఎ. తెలంగాణ ప్రాంతీయ కమిటీ దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో కార్యరూపం దాల్చింది
 బి. తెలంగాణ ప్రాంతీయ కమిటీ హైదరాబాద్‌లోని అమీర్‌పేటలో ఉన్న ప్రకృతి చికిత్స ఆస్పత్రికి ప్రత్యేక గ్రాంటును మంజూరు చేయడంతో పాటు ఉస్మానియా యూనివర్సిటీకి రూ.3 కోట్లు కేటాయించింది
 సి. 1969 తెలంగాణ ఉద్యమం ప్రభావంతో తెలంగాణ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం ప్రకటించిన అష్టసూత్ర పథకంలో 5వ అంశంగా తెలంగాణ ప్రాంతీయ కమిటీ అధికారాలను పెంచింది
 సరైన సమాధానాన్ని గుర్తించండి?
 1) ఎ సరైనది, బి, సి తప్పు
 2) ఎ, బి, సి తప్పు
 3) ఎ, బి సరైనవి, సి తప్పు
 4) ఎ, బి, సి సరైనవి

12. పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం 1962 వరకు తెలంగాణ ప్రాంతానికి విడిగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉండాలి. కానీ ఈ కమిటీని ఎప్పుడు రద్దు చేసి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో విలీనం చేశారు?
 1) 1957 2) 1958
 3) 1959 4) 1960

13. నదీ జలాల పంపిణీలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణా నది జలాల్లో 811 టీఎంసీలు, గోదావరి నది జలాల్లో 1480 టీఎంసీలు కేటాయించగా నదీ పరీవాహక ప్రాంతం, సాగుభూమి విస్తీర్ణం పరంగా తెలంగాణ ప్రాంతానికి దక్కాల్సిన వాటా ఎంత శాతం?
 1) 40 2) 50
 3) 60 4) 70

14. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మూడో పంచవర్ష ప్రణాళిక కాలం నాటికి తెలంగాణలో నికర సాగు భూమిలో 16.6 శాతం భూమికి సాగునీటి సదుపాయం ఉండగా కోస్తాంధ్రలో ఎంత శాతం నికర సాగు భూమికి సాగునీటి సదుపాయం కలదు?
 1) 38.3 2) 44.3
 3) 48.3 4) 52.3

15. ఆంధ్రప్రదేశ్ ఏర్పడే నాటికి కాల్వలు, చెరువులపై ప్రధానంగా ఆధారపడి (సుమారు 13.9 లక్షల ఎకరాలు), బోరుబావులపై అతి తక్కువగా (సుమారు 4 వేల ఎకరాలు) తెలంగాణ ప్రాంతం వ్యవసాయం 2013-14 నాటికి బోరుబావులపై ఆధారపడిన వ్యవసాయ భూమి ఎంత (సుమారుగా)?
 1) 20.74 లక్షల ఎకరాలు
 2) 22.74 లక్షల ఎకరాలు
 3) 26.74 లక్షల ఎకరాలు
 4) 28.84 లక్షల ఎకరాలు

16. స్టేట్‌మెంట్స్
 ఎ. నిజాం కాలంలో గోదావరి బహుళార్థ సాధక ప్రాజెక్ట్ పేరుతో 260 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో 20 లక్షల ఎకరాల వ్యవసాయ భూమిలకు సాగునీటి అందించే లక్ష్యంతో శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్ (పోచంపాడు)ను రూపకల్పన చేశారు
 బి. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం అనంతరం శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీటి నిల్వ సామర్థ్యం 66 టీఎంసీలకు తగ్గించి 5.7 లక్షల ఎకరాలకు నీరందించే విధంగా రీ డిజైన్ చేయడంతో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది
 సరైన సమాధానాన్ని గుర్తించండి?
 1) ఎ సరైనది,బి తప్పు
 2) ఎ తప్పు, బి సరైనది
 3) ఎ, బి సరైనవి
 4) ఎ, బి తప్పు

17. రాజ్యాంగంలోని ఏ నిబంధన ప్రకారం ఉద్యోగాల్లో నివాస అర్హతను విధిస్తూ చట్టాన్ని రూపొందించే అధికారం పార్లమెంటుకు ఉంది?
 1) 16(1) 2) 16(2)
 3) 16(3) 4) 16(4)

18. 1969 తెలంగాణ ఉద్యమం ప్రభావంతో తెలంగాణలో అక్రమంగా ఉద్యోగాలు పొందిన స్థానికేతరులను వెనుకకు పంపడానికి సంబంధించి 1969, జనవరి 19న జరిగిన అఖిలపక్ష సమావేశం తీర్మానం మేరకు 1969, జనవరి 21న జారీ చేసిన గవర్నమెంట్ ఆర్డర్?
 1) గవర్నమెంట్ ఆర్డర్ 35
 2) గవర్నమెంట్ ఆర్డర్ 36
 3) గవర్నమెంట్ ఆర్డర్ 37
 4) గవర్నమెంట్ ఆర్డర్ 38

19. ముల్కీ నిబంధనలు రాజ్యాంగబద్ధమని సుప్రీంకోర్టు ఎప్పుడు తీర్పు వెలువరించింది?
 1) 1972, అక్టోబర్ 2
 2) 1972, నవంబర్ 2
 3) 1972, జూలై 4
 4) 1972, ఆగస్ట్ 14

20. అష్టసూత్ర పథకంలోని మొదటి అంశం ప్రకారం తెలంగాణ మిగులు నిధులను లెక్కించడానికి ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీతో సంబంధం లేనివారు?
 1) జస్టిస్ వశిష్ట భార్గవ
 2) టీఎన్ కృష్ణస్వామి
 3) హరిభూషణ్ భట్
 4) ప్రొఫెసర్ మధుకర్ సింగ్

21. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే తెలంగాణ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చడానికి పార్లమెంటులో నాటి ప్రధాని ఇందిరా గాంధీ అష్టసూత్ర పథకాన్ని ప్రకటించిన రోజు?
 1) 1969, ఏప్రిల్ 11
 2) 1969, మే 11
 3) 1969, జూన్ 2
 4) 1969, జూలై 14

22. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముల్కీ నిబంధనలను కొనసాగించడానికి అవసరమైన రాజ్యాంగ సవరణ విషయంలో సూచనలు చేయడానికి 1969లో కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ?
 1) కుమార్ లలిత్ కమిటీ
 2) కేవన్ వాంఛూ కమిటీ
 3) జస్టిస్ వశిష్ట భార్గవ కమిటీ
 4) ఎంసీ సెతల్వాడ్ కమిటీ

23. అష్టసూత్ర పథకం వల్ల తెలంగాణ ప్రాంత సమస్యలకు పరిష్కారం లభించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం పంచసూత్ర పథకాన్ని ఎప్పుడు ప్రకటించింది?
 1) 1971, నవంబర్ 4
 2) 1972, నవంబర్ 27
 3) 1972, నవంబర్ 30
 4) 1971, నవంబర్ 30

24. తెలంగాణ పీపుల్స్ కన్వెన్షన్‌గా ప్రారంభమై తెలంగాణ ప్రజా సమితిగా ఆవిర్భవించిన సంస్థకు మొదటి అధ్యక్షుడు?
 1) మర్రి చెన్నారెడ్డి
 2) సదాలక్ష్మి
 3) ఏ మదన్ మోహన్
 4) వీ మల్లికార్జున్

25. 1971 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలోని 15 స్థానాల్లో తెలంగాణ ప్రజాసమితి గెలుచుకున్న స్థానాల సంఖ్య?
 1) 9 2) 10
 3) 11 4) 12

26. ముల్కీ నియమాలు కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) వంటి స్వయం ప్రతిపత్తి సంస్థలకు వర్తించవని 1969, జనవరి 3న తీర్పునిచ్చిన హైకోర్టు జడ్జి?
 1) జస్టిస్ మాణికంఠ
 2) జస్టిస్ కుప్పుస్వామి
 3) జస్టిస్ మార్కండేయ
 4) జస్టిస్ రమణి

27. ముల్కీ నిబంధనలు రాజ్యాంగబద్ధమని సీమాంధ్ర ఉద్యోగులను తెలంగాణలో కొనసాగించడానికి సూపర్ న్యూమరీ ఉద్యోగాలను సృష్టించాలని తీర్పునిచ్చిన హైకోర్టు డివిజన్ బెంచ్ జడ్జీలు
 1) జస్టిస్ ఆవుల సాంబశివరావు, జస్టిస్ చెన్నారెడ్డి
 2) జస్టిస్ ఎంసీ సెతల్వాడ్, జస్టిస్ జగన్‌మోహన్ రెడ్డి
 3) జస్టిస్ జగన్‌మోహన్ రెడ్డి, జస్టిస్ ఆవుల సాంబశివరావు
 4) జస్టిస్ ఆవుల సాంబశివరావు, జస్టిస్ పార్థసారథి

28. జై ఆంధ్ర ఉద్యమం ప్రభావంతో ఆరు సూత్రాల పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు ప్రకటించింది?
 1) 1973, సెప్టెంబర్ 21
 2) 1973, అక్టోబర్ 21
 3) 1973, నవంబర్ 21
 4) 1973, డిసెంబర్ 21

29. ఆరు సూత్రాల పథకానికి రాజ్యాంగబద్ధత కల్పించేందుకు జరిగిన రాజ్యాంగ సవరణ?
 1) 32 2) 31
 3) 33 4) 34

30. 1975, అక్టోబర్ 18న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఏ జీవో ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులు ఆచరణలోకి వచ్చాయి?
 1) 572 2) 574
 3) 524 4) 664

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-2 | 2-3 | 3-1 | 4-2 |
| 5-3 | 6-4 | 7-3 | 8-3 |
| 9-1 | 10-4 | 11-4 | 12-1 |
| 13-4 | 14-3 | 15-3 | 16-3 |
| 17-3 | 18-2 | 19-1 | 20-4 |
| 21-1 | 22-2 | 23-2 | 24-3 |
| 25-2 | 26-2 | 27-3 | 28-1 |
| 29-1 | 30-3. | | |

నూతనకంటి వెంకట్
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827